విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

మల్లాపూర్‌: నాచారం రాఘవేంద్రనగర్‌లోని బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో గురువారం ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ గ్రేటర్‌ నేత సాయిజెన్‌శేఖర్‌, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి కృషి



నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ శ్రవణ్‌

మల్కాజిగిరి: ఓల్డ్‌ మల్కాజిగిరిలో డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తానని కార్పొరేటర్‌ శ్రవణ్‌ అన్నారు. అధికారులతో కలిసి గురువారం గురువారం పర్యటించారు. ఓల్డ్‌ మల్కాజిగిరి హనుమాన్‌ టెంపుల్‌ వద్దనున్న ఓపెన్‌ నాలా స్థానంలో పైపులైన్‌ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే మల్కాజిగిరి చౌరస్తా నుంచి సర్ధార్‌పటేల్‌నగర్‌ వరకు దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, నాలా డీసిల్టింగ్‌ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ నవీన్‌, నాగరాజు, విఠోబా, రమేశ్‌ పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్‌

ఉప్పల్‌: చిలుకానగర్‌ డివిజన్‌లో గురువారం పలు అభివృద్ధి పనులకు ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆ డివిజన్‌ కార్పొరేటర్‌ బన్నాల గీత ప్రవీణ్‌ ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులున్నా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్‌ నాయకులు బన్నాల ప్రవీణ్‌ ముదిరాజ్‌, స్థానికులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గ్రాడ్యుయేషన్‌ డే



బోడుప్పల్‌: శుభోదయ కాలనీలోని బచపన్‌ అకాడమీ హైట్స్‌ పబ్లిక్‌ స్కూల్‌లో గురువారం గ్రాడ్యుయేషన్‌ డే వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల రీజినల్‌ డైరెక్టర్‌ రూపారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తామన్నారు. కార్యక్రమంలో రీజినల్‌ అకాడమీ హెడ్‌ సునీత, ప్రిన్సిపాల్‌ సరిత విలియమ్స్‌, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి విజయరామారావు వర్ధంతి



అల్వాల్‌: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పట్లోల్ల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అల్వాల్‌లో మాజీ మంత్రి, సీబీఐ మాజీ డైరెక్టర్‌ కె.విజయరామారావు వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో విజయ్‌, కిరణ్‌, స్థానిక నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పూజలు

రామంతాపూర్‌ : శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్‌ ప్రభాకర్‌ గురువారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యదేవుడిని ఆరాధించి సత్యనారాయణ వ్రతం ఆచరిస్తే అన్ని శుభాలే జరుగుతాయన్నారు. ఆయన వెంట బీజేపీ నేతలు పాల్గొన్నారు.

సీఎస్‌ఆర్‌ నిధులు కేటాయించండి

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- ఈసీఐఎల్‌ సీఎండీకి వినతిపత్రం అందజేత



సీఎండీకి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్‌, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: సీఎస్‌ఆర్‌ నిధులు కేటాయించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ కోరారు. ఈమేరకు ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎలక్ట్రానిక్స్‌ కార్పొరేషన్‌ ఆఫ్‌ ఇండియా లిమిటెడ్‌ (ఈసీఐఎల్‌) చైర్మన్‌ అండ్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ అనురాగ్‌ కుమార్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే సీఎస్‌ఆర్‌ నిధుల వినియోగంపై చర్చించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్‌ పరిధిలో సీఎస్‌ఆర్‌ నిధులతో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎండీ ప్రశంసించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉప్పల్‌ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రభుత్వ పార్కుల్లో వాకింగ్‌ ట్రాక్‌ల నిర్మాణాలకు సీఎస్‌ఆర్‌ నిధులు కేటాయించాలని, అలాగే సంస్థలో స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించాలని విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎండీ తగు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. వారి వెంట మల్లాపూర్‌ కార్పొరేటర్‌ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్‌ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



డీసీకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మల్కాజిగిరి: సర్కిల్‌ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్‌ ఉప కమిషనర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ శ్రవణ్‌, సీనియర్‌ నాయకుడు బక్క నాగరాజు మాట్లాడుతూ.. బాలసరస్వతీనగర్‌, ఇందిరా నెహ్రూనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా రెండు ప్రార్థనా మందిరాలు నిర్మిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అలాగే సాయినగర్‌, ఆనంద్‌బాగ్‌ చౌరస్తాల్లో ట్రాఫిక్‌ నెలకొంటున్నదని రోడ్డు విస్తరణ చేపట్టాలని, దోమల బెడద ఎక్కువగా ఉందని తగు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. వరలక్ష్మి, బాలచందర్‌గౌడ్‌, రామకృష్ణ, విఠోబా, నవీన్‌, దాసన్‌, దేవాదాసు, గోపు రమణారెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత సాధ్యం



మహిళా దినోత్సవంలో కార్పొరేటర్‌ ప్రేమ్‌కుమార్‌

మల్కాజిగిరి: కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని కార్పొరేటర్‌ ప్రేమ్‌కుమార్‌ అన్నారు. ప్రశాంత్‌నగర్‌ కమ్యూనిటీ హాల్‌లో పీవీఎన్‌కాలనీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన హాజరై మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో సర్కిల్‌ డీసీ రాజు, ప్రాజెక్ట్‌ అధికారి మల్లికార్జున్‌, ఏఎంహెచ్‌ఓ డాక్టర్‌ మంజుల, భాగ్యలక్ష్మి, రీనా, మాధురి, వరలక్ష్మి, సత్యమూర్తి, ఉమేశ్‌సింగ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావునగర్‌లో గ్లకోమాపై అవగాహన ర్యాలీ



కాప్రా: ప్రపంచ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా ఈసీఐఎల్‌ సోలిస్‌ ఐ కేర్‌ ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ చేపట్టారు. లయన్స్‌ హాస్పిటల్స్‌ చైర్మన్‌, మాజీ కార్పొరేటర్‌ కొత్త రామారావు హాజరై ర్యాలీని ప్రారంభించగా ఈసీఐఎల్‌ చౌరస్తా నుంచి రాధిక చౌరస్తా వరకు అక్కడి నుంచి తిరిగి ఈసీఐఎల్‌ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్‌ అశోక్‌ మాట్లాడుతూ.. గ్లకోమా వ్యాధి అప్పుడే పుట్టిన శిశువు నుంచి అన్ని వయస్సుల వారికి వచ్చే అవకాశం ఉందన్నారు. దేశంలో ప్రతి 10 మందిలో ఒకరు గ్లకోమాతో బాధపడుతున్నారని తెలిపారు. ఈ వ్యాధిపై సరైనా అవగాహన లేకపోవడంతో ఆలస్యంగా వైద్యులను సంప్రదిస్తున్నారని, ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రవీందర్‌, సంస్థ డైరెక్టర్‌ మహేశ్‌, డాక్టర్‌ అశోక్‌, సందీప్‌, సిబ్బంది సుబ్బారావు, విజయలక్ష్మి, లక్ష్మి, నీరజ, సుజిత్‌, విక్రమ్‌, శ్రీకాంత్‌ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో చెత్తడంపింగ్‌ను అరికట్టండి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అల్వాల్‌: శ్మశాన వాటికలో అక్రమంగా చెత్తను డంపింగ్‌ చేస్తున్నారని, అరికట్టాలని, అలాగే అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని కోరుతూజేఏసీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌ని గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందుకు తహసీల్దార్‌ స్పందించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు ఉదయ్‌ప్రకాశ్‌, జనరల్‌ సెక్రటరీ సుధాకర్‌ పడాల, బీఆర్‌ఎస్‌ నాయకులు డోలు రమేశ్‌, వీరేందర్‌, అమరేందర్‌రెడ్డి, దయాసాగర్‌రావు, పుష్పలత, కనకయ్య పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి



జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్‌ పరిధిలోని ఆరు డివిజన్లలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్‌ కార్పొరేటర్‌ శాంతి శ్రీనివాసరెడ్డి, నాయకులు వెంకన్న, జగదీశ్‌గౌడ్‌ కోరారు. ఈమేరకు జలమండలి జీఎం సునీల్‌కుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తగు చర్యలు తీసుకుంటామని జీఎం హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డోలి రమేశ్‌, లక్ష్మణ్‌యాదవ్‌, భాగ్యానందరావు, శివగౌడ్‌, ఉస్మాన్‌, వాసు, సాయి గౌడ్‌, రమేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌ కమిషనర్‌కు వినతి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్‌ కార్పొరేషన్‌ పర్వతాపూర్‌ సత్యనారాయణ పురం కాలనీకి ఆనుకుని ఉన్న సీపీఆర్‌ఐ రోడ్డులోని సర్వే నంబర్‌ 3,4లోని పార్కు స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని అడ్డుకోవాలని కోరుతూ సత్యనారాయణపురం కాలనీవాసులు మున్సిపల్‌ కమిషనర్‌ త్రిలేశ్వర్‌ రావుకు గురువారం వినతి పత్రం అందజేశారు. దీంతో కమిషనర్‌ సానుకూలంగా స్పందించి స్థలాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. గోపాల్‌ రెడ్డి, భాస్కర్‌, ముత్యం రెడ్డి, ఈశ్వర్‌ రెడ్డి, సత్యనారాయణపురం కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్‌ కమిషనర్‌ త్రిలేశ్వర్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

సత్యం, ధర్మాన్ని పరిరక్షించాలి



రామంతాపూర్‌ : ప్రతిఒక్కరూ సత్యాన్ని, ధర్మాన్ని పరిరక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ, చిన జీయర్‌ స్వామి అన్నారు. రామంతాపూర్‌లోని శ్రీరమా సహిత సత్యనారాయణ దేవస్థానంలో స్వామి వారి 52వ వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం ఆయన హాజరై భక్తులకు అనుగ్రహ భాషనం చేశారు. ఆత్మ సాక్షిగా ప్రతిఒక్కరూ సత్యవంతమైన పనులు చేయాలని బోధించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విజయభారతి, ట్రస్ట్‌ మెంబర్‌ నరసింహారెడ్డి, ప్రధాన అర్చకులు తిరుపతి ఆచార్య శేషా చార్య, సీతారాంచార్యతో పాటు ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

రేషన్‌ బియ్యం, గోధుమలు పట్టివేత



స్వాధీనం చేసుకున్న బస్తాలతో అధికారులు

మల్కాజిగిరి: అక్రమంగా నిల్వచేసిన రేషన్‌ బియ్యం, గోధుమలను సివిల్‌ సప్లై టాస్క్‌ఫోర్స్‌ టీం స్వాధీనం చేసుకున్నది. డీసీపీ రమేశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆనంద్‌బాగ్‌లో ఆదిల్‌ అనే వ్యక్తి రేషన్‌ బియ్యం, గోధుమలు నిల్వ చేశారనే సమాచారంతో దాడులు చేసి 77 క్వింటాళ్ల రేషన్‌ బియ్యం, 22 క్వింటాళ్ల గోధుమలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. దాడుల్లో సీఐ సైదులు, ఎస్‌ఐ కృష్ణ, సివిల్‌ సప్లై విభాగం ఏఎస్‌సీఓ సంధ్య, ఆర్‌ఐ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే సీసీ రోడ్డు పనులు



కాలనీలో పర్యటిస్తున్న మాజీ కార్పొరేటర్‌ జగదీష్‌గౌడ్‌

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్‌లో త్వరలోనే సీసీ రోడ్డు పనులు చేపడుతామని మాజీ కార్పొరేటర్‌ జగదీష్‌గౌడ్‌ అన్నారు. గురువారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనంద్‌బాగ్‌ అసోసియేషన్‌ శ్రీధర్‌ ఎన్‌క్లేవ్‌, మంజురంగా అపార్ట్‌మెంట్స్‌వాసులు వారి ప్రాంతంలో సీసీ రోడ్డు వేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి విజ్ఞప్తి చేయగా రూ 20 లక్షలు మంజూరయ్యాయన్నారు. అలాగే భ్రమరాంభిక కాలనీలో డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సూర్యకుమారి, సుమలత, సుధాకరశర్మ, శాస్త్రి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

డీసీ చాంబర్‌లో బీజేపీ నేతల నిరసన



ఉప్పల్‌: ఉప్పల్‌ హిల్స్‌లో మహిళా గ్రూపుల షెడ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకులు ఉప్పల్‌ సర్కిల్‌ కార్యాలయం డీసీ చాంబర్‌లో గురువారం బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షెడ్‌ తొలగించిన వెంటనే ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడం తగదన్నారు. స్పందించిన డిసి వెంటనే విచారించి చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో నిరసన విరమించారు. కార్యక్రమంలో రేవల్లిరాజు, మార్నేణి ఫణిందర్‌, విఠల్‌ రావు, ఆడెపు రమేశ్‌, కాలనీ ప్రతినిధులు మంగల సుధాకర్‌, కంచర్ల పరశురాం, వెంకట్‌, జయరాం, వినయ్‌ తదితరులు పాల్గొన్నారు.

జలమండలి అధికారులతో కార్పొరేటర్‌ సమావేశం



జలమండలి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్‌ శాంతి

అల్వాల్‌: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేటర్‌ శాంతిశ్రీనివాస్‌ రెడ్డి గురువారం జలమండలి జీఎం సునీల్‌, పలువురు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సీవరేజ్‌ లైన్‌, వాటర్‌ లైన్‌ ప్రతిపాదనలను మంజూరు కోసం పంపాలన్నారు. అలాగే మురుగునీరు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్లు కృష్ణమాచారి, రమేశ్‌, నాయకులు అరుణ్‌, శోభన్‌, జావేద్‌ తదితరులు పాల్గొన్నారు.

‘లైంగికదాడి నిందితుడిని కఠినంగా శిక్షించాలి’



మల్కాజిగిరి చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశ కార్యకర్తలు

మల్కాజిగిరి: జగిత్యాలలో ఆశ కార్యకర్తపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌ చేస్తూ సీఐటీయూ అనుబంధ ఆశ వర్కర్స్‌ యూనియన్‌ మల్కాజిగిరి ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా, మండల నాయకులు హేమలత, బంగారు నర్సింగరావు మాట్లాడుతూ.. ఘటన జరిగి 20 రోజులవుతున్నా నిందితుడిని పట్టుకోకపోవడం సిగ్గుచేటన్నారు. నిందితుడిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి ఫాస్ట్‌ట్రాక్‌ కోర్టు ద్వారా విచారణ జరిపించాలన్నారు. అలాగే ఆశ వర్కర్లకు వ్యక్తిగత, ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీలో నాయకులు హేమలత, వసంత, చంద్రకాంత, సంతోష, మాధవి, రాణి, బాలామణి తదితరులు పాల్గొన్నారు.

జేజీఆర్‌లో హోలీ వేడుకలు



బోడుప్పల్‌: బృందావన్‌ కాలనీలోని జేజీఆర్‌ ఉన్నత పాఠశాలలో గురువారం హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్‌ గంగరాజు మాట్లాడుతూ.. హోలీ రంగుల పండుగని, కెమికల్స్‌ లేని రంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు ఒకరికొకరు రంగులు చల్లుకుని వేడుకలను జరుపుకున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కార్పొరేటర్‌



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కార్పొరేటర్‌ సునీత

గౌతంనగర్‌: గౌతంనగర్‌ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు రూ.కోటి నిధులు మంజూరు కాగా, కార్పొరేటర్‌ మేకల సునీతరామయాదవ్‌ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని గురువారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. గౌతంనగర్‌లోని పలు కాలనీల్లో నిధులు లేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులను కలిసి వివరించడంతో పాటు డివిజన్‌కు రూ.కోటి నిధులు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్‌, బైరు అనిల్‌, నర్సింగ్‌రావు, కిట్టు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి



గౌతంనగర్‌: వివేకానంద రైసింగ్‌ సొసైటీ ఆధ్వర్యంలో గౌతంనగర్‌ వివేకానంద విగ్రహం వద్ద తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ.. రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అందరికీ అర్థమయ్యేలా ఐదు రోజుల్లోనే రచించిన గొప్ప కవయిత్రి మొల్లమాంబ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు మహ్మద్‌ రషీద్‌, వెంకటరమణ, శ్రీరామ్‌యాదవ్‌, లచ్చయ్య, దశరథ్‌, వంశీ పాల్గొన్నారు.

నందనవనం పార్కును కాపాడుకుంటాం

జవహర్‌నగర్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్‌

జవహర్‌నగర్‌: జవహర్‌నగర్‌లోని నందనవనం పార్కును కాపాడుకుంటామని జవహర్‌నగర్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్‌ అన్నారు. పార్కులో కొందరు దుండగులు కబ్జా చేయడానికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి గురువారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 2021లో అప్పటి ప్రభుత్వం దాదాపు రూ. 35 లక్షల వ్యయంతో సర్వే నెం .510లో 17 గుంటల్లో నందనవనాన్ని ఏర్పాటు చేసిందన్నారు. అయితే ఈ భూమిని స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహకారంతో స్థానిక బీఆర్‌ఎస్‌ అధ్యక్షుడు కొండల్‌ ముదిరాజ్‌ కబ్జాకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బుధవారం ఉదయం పార్కులోని వస్తువులను కొందరు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మల్లారెడ్డి చిత్తశుద్ధిని నిరూపించుకుని పార్క్‌ స్థలాన్ని కాపాడి, బీఆర్‌ఎస్‌ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. ఈ ఘటనపై జవహర్‌నగర్‌ కమిషనర్‌ వసంత ఫిర్యాదు చేసిందని, పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌ వేణు ముదిరాజ్‌, నాయకురాలు లత, వినయ్‌కుమార్‌, మిట్టూ, కాలనీవాసులు పుష్పలత, ఐలమ్మ, రత్న, బాలమణి, మౌనిక, రవీంద్రారెడ్డి, సందీప్‌, రాంబాబు, దేవేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



బాలకృష్ణ

మల్కాజిగిరి: వ్యక్తి అదృశ్యమైన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ సునీల్‌కుమార్‌ తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరానెహ్రూనగర్‌కు చెందిన కొత్తపల్లి బాలకృష్ణ (38) బార్బర్‌. ఏడాదిగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈనెల 10 న బాలకృష్ణ భార్య మాలతి పని మీద బయటకు వెళ్లి మధ్యాహ్నం వచ్చేసరికి బాలకృష్ణ కనిపించలేదు. దీంతో పిల్లలను అడగగా ఊరికి వెళ్తున్నానని, 2 రోజుల్లో వస్తానని చెప్పాడు. అటు ఊరికి వెళ్లకపోవడం, ఇటు ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని భార్య గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌ మేళాకు స్పందన



మేళాకు హాజరైన నిరుద్యోగులు

ఉప్పల్‌: ఉప్పల్‌ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన జాబ్‌ మేళాకు విశేష స్పందన వచ్చిందని ప్రిన్సిపాల్‌ డా. విజయ్‌ కుమార్‌ తెలిపారు. ఫాక్స్‌కాన్‌ కంపెనీలో అసెంబ్లింగ్‌ ఆపరేటర్లుగా దాదాపుగా 54 మంది నిరుద్యోగులు ఎంపిక అయ్యారని పేర్కొన్నారు. టీఎస్‌కేసీ ప్లేస్‌మెంట్‌ కన్వీనర్‌ డా. తిరుపతయ్య మాట్లాడుతూ.. ఉప్పల్‌ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న 31 మంది విద్యార్థులు ఉద్యోగం పొందడం అభినందనీయమన్నారు. అలాగే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన 23 మంది నిరుద్యోగులు కూడా జాబ్‌ పొందారని తెలిపారు. కార్యక్రమంలో కేఎస్‌టీ మూర్తి, రేణుక, పి.విజయ్‌కుమార్‌, డా. ఆర్‌ చంద్రసాగర్‌, డా. ఎల్‌ చంద్రకళ, ఎం. మమత, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.